రోడ్లన్నీ బొగ్గు పాలు

- లారీల ఓవర్ లోడ్‌తో మసిబారిపోతున్న రహదారులు
- కళ్లలో బొగ్గు రవ్వలు పడి పాదచారులు, వాహన చోదకుల పాట్లు



వర్షపు నీటితో బొగ్గు కలిసి బురదగా మారడంతో ప్రమాదాలు జరుగుతున్న వడ్లపూడి వంతెన



పరదాలు లేకుండా బొగ్గు రవాణా చేస్తున్న వైనం

కూర్మన్నపాలెం: లారీల్లో పరిమితికి మించి బొగ్గు రవాణా చేస్తుండడంతో రోడ్డంతా బొగ్గు రవ్వలతో నిండిపోతోంది. విశాఖపట్నం, గంగవరం పోర్టుల నుండి ఇతర ప్రాంతాలకు నిత్యం వందలాది లారీల్లో బొగ్గు రవాణా చేస్తున్నారు. జాతీయ రహదారి మీదుగా పరిమితికి మించి ఎటువంటి పరదాలు కట్టకుండా బొగ్గు రవాణా చేస్తుండడంతో దారి పొడవునా బొగ్గు జారిపడి మార్గం మొత్తం బొగ్గుతో నిండిపోతుంది. ఆ దారిలో వెళ్లే పాదచారులు, వాహన చోదకుల కళ్లలో ఈ బొగ్గు ధూళి, రవ్వలు పడి కళ్ల మంటలకు గురవుతున్నారు. శ్రీనగర్ వంతెన, వడ్లపూడి జాతీయ రహదారి, కూర్మన్నపాలెం టోల్‌గేట్ రోడ్డుకు ఇరువైపులా బొగ్గుతో నిండిపోయి రోడ్డంతా నల్లగా మారిపోయింది. ముఖ్యంగా జాతీయ రహదారిపై గోతులున్న చోట అధికంగా బొగ్గు చేరుతోంది. దీంతో వర్షం పడితే నీరు, బొగ్గు మిళితమై గోతులు కనిపించక వాహనచోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. వాహనాలు జారి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. వంతెనలపై అయితే మరీ దారుణంగా బొగ్గు నిల్వలు పేరుకుపోయాయి. రోడ్లపై చేరిన బొగ్గును జీవీఎంసీ సిబ్బంది తొలగించినా.. దానిని తరలించకుండా అక్కడే వదిలేస్తుండడంతో పరిస్థితి షరా మామూలుగానే మారుతోంది. ఓవర్ లోడ్‌తో రావాణా చేసే లారీలపై చర్యలు తీసుకోవడంతో పాటు దారి పొడవునా చేరిన బొగ్గును వెంటనే తొలగించే ఏర్పాట్లు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు. కేవలం పరిశ్రమల గురించి మాత్రమే కాకుండా సామాన్య ప్రజల గురించి కూడా ఆలోచించి పరిమితికి మించి బొగ్గు రవాణా చేస్తున్న లారీలపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



వడ్లపూడి జాతీయ రహదారిపై పేరుకుపోయిన బొగ్గు నిల్వలు

ఎటు చూసినా బొగ్గు రవ్వలే..

వడ్లపూడి జంక్షన్ నుండి ఇటు కూర్మన్నపాలెం, అటు శ్రీనగర్ వంతెన వరకు రోడ్లన్నీ బొగ్గుతో నిండిపోయి ఎటు చూసినా బొగ్గు రవ్వలే కనిపిస్తున్నాయి. దీంతో స్థానికులు నిత్యం కళ్ల మంటలతో ఇబ్బంది పడుతున్నారు. కాలేజీలకు వెళ్లే వారు, ఉద్యోగాలకు, కూలి పనులకు వెళ్లే వారు ఈ మార్గం గుండానే ప్రయాణిస్తూ కళ్లలో పడుతున్న బొగ్గు రవ్వలతో నిత్యం నరకం చూస్తున్నారు. ఇప్పటికైనా బొగ్గు రవాణా చేసే వాహనాలపై చర్యలు తీసుకోవాలి.

– దాసరి శ్రీను, వడ్లపూడి.

రహదారి రూపురేఖలే మారిపోయాయి..

శ్రీనగర్ నుండి కూర్మన్నపాలెం వరకు ఉన్న జాతీయ రహదారి మొత్తం రూపురేఖలే మారిపోయాయి. బొగ్గుతో వెళ్తున్న లారీ వెనుక వెళ్తుంటే బొగ్గు ఎగిరి కళ్లలో పడుతోంది. కంటి ఆస్పత్రికి వెళ్లి చికిత్స చేయించుకోవలసి వస్తోంది. అధికారులు చర్యలు తీసుకుని బొగ్గు ఓవర్ లోడ్‌తో రవాణా చేసే వాహనాలపైన, పరదాలు లేకుండా బొగ్గు రావాణా చేసే వారిపైనా చర్యలు తీసుకోవాలి.

– అడారి అనిల్, కూర్మన్నపాలెం.

సీఎం జగన్‌తోనే పేదల సొంతింటి కల సాకారం



హరిజనజగ్గయ్యపాలెంలో సంక్షేమ పథకాల బ్రోచర్‌ను మహిళకు అందజేస్తున్న ఎమ్మెల్యే నాగిరెడ్డి

అక్కిరెడ్డిపాలెం: పేదవాడి సొంతింటి కల సీఎం జగన్ మోహన్‌రెడ్డితోనే సాధ్యమయిందని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. 69వ వార్డు హరిజనజగ్గయ్యపాలెంలో సోమవారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంక్షేమ పథకాల బ్రోచర్‌ను మహిళలకు అందజేశారు. సీఎం జగన్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల అభివృద్ధే ధ్యేయంగా పాలన సాగిస్తున్నారన్నారు. జగన్ స్ఫూర్తిగా తాను హరిజనజగ్గయ్యపాలెంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానన్నారు. ఆయన దృష్టికి వచ్చిన సమస్యలను అక్కడికక్కడే సంబంధిత సచివాలయ సిబ్బందితో పరిష్కరించారు. వార్డు అధ్యక్షుడు బోగాది సన్యాసిరావు నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి, వైఎస్సార్ సీపీ గాజువాక ఇన్‌చార్జి తిప్పల దేవన్‌రెడ్డి, నాయకులు పెట్ల అప్పారావు, మారుపూడి సూరిబాబు, రజక కార్పొరేషన్ డైరెక్టర్ ఈగలపాటి యువశ్రీ, పెట్ల రవి కుమార్, నంది శివకుమార్, మళ్లా కుమార్, కమరున్నీసా బేగం, పెట్ల ఈశ్వరరావు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఒత్తిడి దూరం



కార్యక్రమంలో మాట్లాడుతున్న భెల్ (హెచ్‌పీవీపీ) జీఎం ఇన్‌చార్జి జితేంద్రరెడ్డి

అక్కిరెడ్డిపాలెం: క్రీడలతో మానసిక ఒత్తిడి తొలగి, నూతన ఉత్తేజం కలుగుతుందని భెల్ (హెచ్‌పీవీపీ) జీఎం ఇన్‌చార్జి జితేంద్రరెడ్డి అన్నారు. సంస్థ విశాఖపట్నం యూనిట్‌లో యువ కార్మికులు, ఉద్యోగులతో క్రికెట్, వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ముగింపు సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ క్రీడలు ఉద్యోగుల్లో ఐక్యతతో పాటు వారిలోని క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీస్తాయన్నారు. సంస్థకు చెందిన ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సంస్థ క్రీడా మైదానంలో జరిగిన పోటీల్లో క్రికెట్‌లో 5 టీములు, వాలీబాల్‌లో 4 టీములు పాల్గొన్నాయి. పాలకవర్గం ప్రతినిధుల సమన్వయంతో సింహాద్రి కమ్యూనిటీ సెంటర్ సహకారంతో నిర్వహించిన పోటీల్లో విజేతలైన టీములకు జీఎం ఇన్‌చార్జి జితేంద్రరెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఏజీఎం ప్రొడక్షన్ హెడ్ కండపాల్, హెచ్‌ఆర్ హెడ్ ఎంవీఎస్ రాజు, స్టీల్‌ప్లాంట్ గుర్తింపు యూనియన్ ప్రధాన కార్యదర్శి డి.ఆదినారాయణ, సంస్థ యూనియన్ ప్రతినిధులు కె.దేముడు, పడాల రమణ, ఎస్.సాహు, అల్లం వెంకటరావు, పీవీఎస్ రాజు, ఆర్.అప్పారావు, ఎ.నర్సింగరావు, ప్రవీన్, మనోజ్ నాయక్, వీరబాబు, బాషా, అపురూప్ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

మజ్జిగ చలివేంద్రం ప్రారంభం



తుంగ్లాంలో మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ గోవింద రెడ్డి

అక్కిరెడ్డిపాలెం: జీవీఎంసీ 69వ వార్డు తుంగ్లాంలో మజ్జిగ చలివేంద్రాన్ని వార్డు కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి ప్రారంభించారు. కార్పొరేటర్ 25వ వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం నుంచి మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. అయ్యప్ప స్వామి పీఠం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు కాకి రామిరెడ్డి, మడసాల రాంబాబు, మద్ది రాజిబాబు, పైడిరాజు, నిమ్మకాయల గంగిరెడ్డి, శీరపు శంకర్‌రెడ్డి, సత్యనారాయణ, గిడుతూరి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

బోన్ క్యాన్సర్ బాధితురాలికి ఆర్థిక సాయం



బాధితురాలికి ఆర్థిక సాయం అందజేస్తున్న కేఎస్ఆర్

పెదగంట్యాడ: ఆరోగ్యశ్రీలో బోన్ క్యాన్సర్‌ను కూడా చేర్చాలని భారతీయ జనతా పార్టీ గాజువాక నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నర్సింగరావు కోరారు. పెదగంట్యాడలోని బీసీ కాలనీకి చెందిన ఆటోడ్రైవర్ గంట్యాడ అప్పారావు కుమార్తె సింధూజ అనే బాలిక ఐదేళ్ల నుంచి బోన్ క్యాన్సర్‌తో బాధపడుతోంది. ఈ నేపథ్యంలో ఆ కుటుంబాన్ని సోమవారం ఆయన పరామర్శించారు. ఆమె చికిత్స నిమిత్తం రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆ బాలిక వైద్యానికి అయ్యే రూ.15 లక్షల ఖర్చును భరించేలా కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి, ప్రధాన మంత్రికి ఎంపీ జీవీఎల్ నరసింహారావు ద్వారా కోరనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్, గూటూరు శంకరరావు, వెంకటరావు, రంజిత్, జాగారపు శ్రీను, మనోహర్, రాజశేఖర్, రామస్వామి పాల్గొన్నారు.

కబడ్డీ పోటీల పోస్టర్ ఆవిష్కరణ



కబడ్డీ పోటీల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి

పెదగంట్యాడ: కబడ్డీ క్రీడకు సీతానగరం పెట్టింది పేరని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. గత 40 సంవత్సరాలుగా ఎస్ఆర్‌వైఎస్ఎస్ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు నిర్వహిస్తూ వస్తున్నారని చెప్పారు. దుర్గమాంబ అమ్మవారి పండగ సందర్భంగా ఎస్ఆర్‌వైఎస్ఎస్ ఆధ్వర్యంలో ఈ నెల 16 నుంచి 18 వరకూ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా పోటీల పోస్టర్‌ను సోమవారం ఆయన ఆవిష్కరించారు. ఏపీ స్టేట్ సివిల్ సప్లైస్ డైరెక్టర్ మొల్లి చిన్న పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పల గురుమూర్తిరెడ్డి, బీజేపీ నేత కరణంరెడ్డి నర్సింగరావు, కార్పొరేటర్ ఉరుకూటి చందు, నాయకులు నక్కా వెంకటరమణ, పల్లా రమణ, మసేనురావు, రమణబాబు పాల్గొన్నారు.

మోదీ, అమిత్ షాలపై ఫిర్యాదు

పెదగంట్యాడ: కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, అతని కుటుంబ సభ్యులపై హత్యాయత్నానికి ప్రయత్నం చేసిన మణికంఠ రాథోడ్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆ పార్టీ గాజువాక సమన్వయకర్త జెర్రిపోతుల ముత్యాలు కోరారు. ఈ మేరకు న్యూపోర్టు పోలీస్‌స్టేషన్‌లో సోమవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హత్యాయత్నం కుట్రలో భాగస్వాములైన నరేంద్ర మోదీ, అమిత్‌షాతో పాటు బసవరాజ్ బొమ్మయ్‌పై కేసు నమోదు చేయాలన్నారు.

చికిత్స పొందుతూ కాంట్రాక్ట్ కార్మికుడు మృతి



కాంట్రాక్టర్, యాజమాన్యం ప్రతినిధులతో మాట్లాడుతున్న కార్మిక నాయకులు

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్‌లో జరిగిన ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న కాంట్రాక్ట్ కార్మికుడు మృతి చెందారు. కార్మిక సంఘాల సమాచారం మేరకు వివరాలివి. స్టీల్‌ప్లాంట్ స్టీల్ మెల్ట్ షాప్‌లో శనివారం ఉదయం ఎత్తు నుంచి పడిన ఘటనలో నడుపూరుకు చెందిన కె. కృపావరం (50) తీవ్రంగా గాయపడ్డారు. అతన్ని చికిత్స నిమిత్తం ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మృతి చెందారు. మృతుని కుటుంబ సభ్యులకు నష్టపరిహారం చెల్లించాలని ఏఐటీయూసీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. చర్చల అనంతరం కంపెనీ నష్టపరిహారంతో సంబంధం లేకుండా రూ.3 లక్షలు చెల్లించడానికి, కుటుంబీలకు తాత్కాలిక ఉపాధి కల్పించడానికి అంగీకరించారు. చర్చల్లో విభాగాధిపతి డే, ఏజీఎం శ్రీనివాసరావు, పర్సనల్ అధికారి రాజేశ్వరరావు, యూనియన్ ప్రధాన కార్యదర్శి మంత్రి రవి, నందికి తాతారావు, నాగరాజు, కాంట్రాక్టర్ ప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యార్థినికి ఎమ్మెల్యే నాగిరెడ్డి అభినందన



జ్యోత్స్న ప్రియను అభినందిస్తున్న ఎమ్మెల్యే నాగిరెడ్డి

మల్కాపురం: ఇటీవల వెలువడిన పదో తరగతి ఫలితాల్లో 560 మార్కులు సాధించి యారాడ జిల్లా పరిషత్ పాఠశాల టాపర్‌గా నిలిచిన జ్యోత్స్నప్రియను గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అభినందించారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద సోమవారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో విద్యార్థిని తల్లిదండ్రులు,యారాడ గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సత్కారం



విద్యార్థులను సత్కరిస్తున్న పాఠశాల విద్యా కమిటీ, హెచ్ఎం

అగనంపూడి: విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదువుకొని ఉత్తమ ఫలితాలు సాధించారని 85వ వార్డు కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ చైర్మన్ ఇల్లపు వరలక్ష్మి అన్నారు. పదవ తరగతి ఫలితాల్లో 574 మార్కులు సాధించిన షేక్ షబ్బీర్ మొహిద్దీన్, 559 మార్కులు సాధించిన దాసరి పూజిత, 555 మార్కులు సాధించిన పెరుగు నాగమణిలను ఘనంగా సత్కరించారు. తరువాత ఐదొందలు పైబడి మార్కులు సాధించిన 17 మంది విద్యార్థులను ఆమె అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి విద్యాభివృద్ధికి చేస్తున్న కృషికి ఫలితం కనపడుతుందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు ఇల్లపు ప్రసాద్, అగనంపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం కృష్ణారావు, కమిటీ చైర్మన్ బంధం అప్పలరాజు, కమిటీ ప్రతినిధులు దాసరి సత్యవేణి, సింగిడి సింహాచలం, బేతా అనిత, అట్లా శ్రీనివాసరావు, కొటారి రమాదేవి, పెదిరెడ్ల హరీష్, చామంతుల చిన్నమ్ములు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న కణితి జెడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు తదితరులు

కణితి జెడ్పీ హైస్కూల్లో..

కూర్మన్నపాలెం: పదవ తరగతి ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన కణితి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అంజలి (586), జేడీ నందకిషోర్ (575), ఈ.సోనియా (571)లతో పాటు 19 మంది 500 పైగా మార్కులు సాధించిన విద్యార్థులను సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూర్యప్రకాశరావు, పీడీ మన్నాజీ, ఉపాధ్యాయులు అభినందించారు.

చలివేంద్రాలపై పర్యవేక్షణ ఉండాలి

ఉక్కునగరం: జీవీఎంసీ ఏర్పాటు చేసిన చలివేంద్రాలపై పర్యవేక్షణ చేయాలని 78వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి. గంగారావు కోరారు. ఈ విషయమై సోమవారం జీవీఎంసీ కమిషనర్‌కు లేఖ రాశారు. 45 రోజుల పాటు 184 చోట్ల చలివేంద్రాల నిర్వహణకు జీవీఎంసీ రూ.75 లక్షలు కాంట్రాక్టర్లకు చెల్లిస్తుందన్నారు. అయితే చలివేంద్రాల షెడ్లు నాసిరకంగా, అపరిశుభ్రంగా ఉండటం, అక్కడ నీరు నిల్వ చేసేందుకు ప్లాస్టిక్ డ్రమ్ములు లేకపోవడం తమ పరిశీలనలో తేలిందన్నారు. మంచి నీరు ఇచ్చేందుకు రోజుకు ఒక మనిషికి రూ. 450 చొప్పున చెల్లిస్తుండగా చాలా చోట్ల ఆ మనుషులు కూడా లేరన్నారు. తమ వార్డులో రెండు చోట్ల చలివేంద్రాలు పెట్టగా అక్కడ మంచి నీటి డ్రమ్ములు లేవు, మనుషులు కూడా లేరన్నారు. చలివేంద్రాల నిర్వహణలో జరుగుతున్న అవినీతిని అరికట్టడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన లేఖలో కోరారు.

ముగిసిన దివ్యాంగుల చెస్ పోటీలు



విజేతలతో ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, బీజేపీ నేత కేఎస్ఆర్, నిర్వాహకులు

పెదగంట్యాడ: ప్రతిభకు అంగవైకల్యం అడ్డు కాదని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. ఏబీసీ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ స్వరూప్ ఆధ్వర్యంలో స్థానిక వికాస్‌నగర్ ఇండోర్ స్టేడియంలో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన దివ్యాంగుల కోసం రెండు రోజుల పాటు నిర్వహించిన చదరంగం పోటీలు ఉత్సాహంగా ముగిశాయి. సుమారు 170 మంది క్రీడాకారులు హాజరయ్యారు. విజేతలకు ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. శారీరక వైకల్యం విభాగంలో కె.ప్రహ్లాద్, జ్వాలాముఖి, రాపర్తి శివకుమార్ విజేతలుగా నిలిచారు. వీరికి రూ.40 వేలతో పాటు ట్రోఫీలు బహూకరించారు. అలాగే అంధ వైకల్యం విభాగంలో ఎస్.వెంకట్‌రెడ్డి, సీహెచ్ కుమార్‌రాజా, ఎం.ప్రసన్నకుమార్ విజయం సాధించారు. వీరికి కూడా రూ.40 వేలతో పాటు ట్రోఫీలు అందజేశారు. చెముడు, మూగ వైకల్యం విభాగంలో గరుగు కృష్ణారెడ్డి, కొల్లపూడి అమర్‌నాథ్, వెంకటేశ్వరరావుకు రూ.40 వేలతో పాటు ట్రోఫీలు అందజేశారు. బీజేపీ గాజువాక నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నర్సింగరావు, ఏఎస్ఆర్ హెల్పింగ్ హ్యాండ్స్ అధినేత ఏఎస్ఆర్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

వేసవి విజ్ఞాన శిబిరం ప్రారంభం



వేసవి విజ్ఞాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న అద్దంకి రాఘవాచార్యులు



వేసవి విజ్ఞాన శిబిరం ప్రారంభోత్సవంలో పాల్గొన్న నాయకులు

పెదగంట్యాడ: వేసవి సెలవుల్లో విద్యార్థులు విజ్ఞానాన్ని మరింత పెంచుకునేందుకు శిబిరాలు దోహదం చేస్తాయని సాహిత్య సుధ వ్యవస్థాపక అధ్యక్షుడు అద్దంకి రాఘవాచార్యులు అన్నారు. పెదగంట్యాడ శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి పీవీ రమణ ఆధ్వర్యంలో వేసవి విజ్ఞాన శిబిరాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి, వారికి ఆసక్తి ఉన్న రంగాల్లో శిక్షణ ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు బి.హరి, పాఠకులు పాల్గొన్నారు.

గాజువాక శాఖా గ్రంథాలయంలో..

గాజువాక: గాజువాక శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరాన్ని డీసీఎంఎస్ చైర్ పర్సన్ పల్లా చినతల్లి సోమవారం ప్రారంభించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో కథలు, కథనాలు, సృజనాత్మక కృత్యాలు ఉంటాయని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. విద్యార్థులు ఈ శిబిరాలకు హాజరై సృజనాత్మకతను పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా పౌర హక్కుల సంఘం అధ్యక్షుడు తుంపాల శ్రీరామ్మూర్తి, సాహిత్య సుధ అధ్యక్షుడు అద్దంకి రాఘవాచార్యులు, ఐద్వా నగర కమిటీ ఉపాధ్యక్షురాలు కె.సంతోషం, గ్రంథాలయాధికారి బి.చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

తడి-పొడి చెత్తపై అవగాహన



తడి-పొడి చెత్తపై అవగాహన కల్పిస్తున్న జీవీఎంసీ అధికారులు

కూర్మన్నపాలెం : జీవీఎంసీ 86వ వార్డు పరిధి భరత్‌నగర్-2లోని షకీల సూపర్ మార్కెట్ సెంటర్ వద్ద ప్రజలకు తడి-పొడి చెత్తపై అవగాహన కల్పించారు. గాజువాక జోనల్ కమిషనర్ సింహాచలం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతతోనే వ్యాధులను నివారించవచ్చని, ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూడాలన్నారు. ప్రతి మంగళ, శుక్రవారం డ్రై డే పాటించాలన్నారు. యూజర్ చార్జీలను ప్రతి ఒక్కరు చెల్లించాలన్నారు. వార్డు కార్పొరేటర్ లేళ్ల కోటేశ్వరరావు, ఏఎంహెచ్‌వో, జీవీఎంసీ శానిటరీ ఇన్స్‌పెక్టర్, వార్డు శానిటరీ ఇన్స్‌పెక్టర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి వినతి

గాజువాక : గాజువాక పట్టణంలో ప్రధాన సమస్యలు పరిష్కరించాలని బీజేపీ నాయకులు జీవీఎంసీ అధికారులను కోరారు. ఈ మేరకు ఆ పార్టీ గాజువాక కన్వీనర్ కరణంరెడ్డి నర్సింగరావు ఆధ్వర్యంలో జెడ్సీ పి.సింహాచలంకు సోమవారం వినతిపత్రం సమర్పించారు. వివిధ కారణాలతో ఉత్పన్నమవుతున్న కాలుష్య సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపర్చాలని, పందులను నిరోధించాలని, దోమలను అరికట్టడానికి చర్యలు చేపట్టాలని, అనధికార నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. తమ వినతిపై జెడ్సీ సానుకూలంగా స్పందించారని నర్సింగరావు పేర్కొన్నారు. బీజేపీ నాయకులు గూటూరు శంకరరావు, ములకలపల్లి ప్రకాష్, వెంకటరావు, రాజశేఖర్, రామస్వామి, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక నాయకుడి కుటుంబానికి పరామర్శ

అక్కిరెడ్డిపాలెం: సీనియర్ వైఎస్సార్‌సీపీ నాయకుడు, ఇంటక్ నేత సురకాశీ ఉమామహేశ్వరరావు లేని లోటు తీర్చలేనిదని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ అన్నారు. సోమవారం 68వ వార్డు మిందిలో ఉమామహేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు గుడివాడ అనూష, గుడివాడ లతీష్, ఉరుకూటి చందు, ఇంటక్ జాతీయ కార్యదర్శి మంత్రి రాజశేఖర్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గుడివాడ అమ్మన్న, వైఎస్సార్‌సీపీ సీఈసీ మెంబర్ గుడివాడ అప్పలరామ్మూర్తి, మాజీ కౌన్సిలర్ ఈటి శ్యామలరావు, నాయకులు ద్రోణంరాజు శ్రీవత్సవ్, సూరకాశి రాంబాబు, కాంగ్రెస్ నాయకుడు గుడివాడ శ్రీనివాసరావు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

డ్రైనేజీకి అవుట్‌లెట్లు ఏర్పాటు చేయాలి

కూర్మన్నపాలెం : జీవీఎంసీ 87వ వార్డు పరిధిలోని నిర్వాసితకాలనీలో నిర్మించిన అండర్‌గ్రౌండ్ డ్రైనేజీలకు అవుట్‌లెట్లు ఏర్పాటు చేయాలని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డికి సోమవారం స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు వినతిపత్రం సమర్పించారు. డ్రైనేజీ పనులు పూర్తి చేసి 12 సంవత్సరాలు అవుతున్నా అవుట్‌లెట్లు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యేకు వివరించారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే జీవీఎంసీ అధికారులతో మాట్లాడి తొందరలోనే సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి కోమటి శ్రీనివాసరావు, బొడ్డ గోవింద్, బలిరెడ్డి నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

సమస్యలపై ఉద్యోగుల నిరసన

మహారాణిపేట: ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర కార్యవర్గం పిలుపు మేరకు సోమవారం ఉదయం కలెక్టరేట్ ఎదుట ఉద్యోగులు నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం జేఏసీ నాయకులు కలెక్టరేట్‌లో జరుగుతున్న స్పందన కార్యక్రమంలో వినతిపత్రం సమర్పించారు. ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లు, కాంటాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఏపీ అమరావతి జేఏసీ జిల్లా అసోసియేషన్ చైర్మన్ ఎస్.ఎ.త్రినాథరావు, జిల్లా సెక్రటరీ జనరల్, కె.శ్రీనివాసరావు, కోశాధికారి రవిశంకర్, కో చైర్మన్ నమ్మి శ్రీనివాసరావు, కో చైర్మన్ ఎ.శ్రీనివాసరావు, కార్యదర్శి పి.యు.ఎస్.మహేష్, ఏపీఆర్ఎస్ కార్యదర్శి సిహెచ్.వి.రమేష్, వైస్ ప్రెసిడెంట్ శైలజ పాణిగ్రహి, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఎదురు లేనిది కార్మికుల పోరాట శక్తి



816వ రోజు దీక్షలో పాల్గొన్న పోరాట కమిటీ నాయకులు

కూర్మన్నపాలెం: కార్మికుల పోరాట శక్తికి ఎదురుండదని, ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణలో కేంద్ర ప్రభుత్వం దిగి రాక తప్పదని ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు అన్నారు. ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం స్టీల్‌ప్లాంట్ ఆర్చి వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారం 816వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలో పలువురు కార్మికులు పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విశాఖ ఉక్కును ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను కార్మికులంతా ఐక్యంగా ఎదుర్కొంటామన్నారు. కార్యక్రమంలో పోరాట కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.